ప్రత్యేక పూజలు



పూజాలో పాల్గొన్న పద్మశాలి సంఘం నేతలు

మన్సూరాబాద్: పద్మశాలి సంక్షేమ సంఘం, మన్సూరాబాద్ ఆధ్వర్యంలో శ్రీరామ్‌నగర్ కాలనీలోని సాయిబాబా ఆలయంలో సోమవారం యజ్ఞోపవేతం, గాయత్రీధారణ, హోమం కార్యక్రమాలను నిర్వహించారు. డివిజన్ పరిధిలోని పలువురు పద్మశాలీయులు హాజరై యజ్ఞోపవేతధారణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గంజి వెంకటేషం, గౌరవ అధ్యక్షుడు గంజి సత్తయ్య, నాయకులు సీతా వెంకటేశం, గజం సత్యనారాయణ, మారం నర్సింహ, పున్న రాములు, సుదర్శన్, గంజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సెలవుపై వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్

చాదర్‌ఘాట్: రాష్ట్ర వికలాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ బి.శైలజ ఈనెల 26వ తేదీ వరకు సెలవుపై వెళ్లారు. తాత్కాలిక డైరెక్టర్‌గా ఎవరికి బాధ్యతలు ఇచ్చారో తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

నాగోలులో ఫొటోగ్రఫీ దినోత్సవం



లూయిస్ దగురే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

నాగోలు: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నాగోలు ఫొటో–వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాగోలులో కెమెరా సృష్టికర్త లూయిస్ దగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు సహదేవ్ మాట్లాడుతూ.. జీవితంలో గత స్మృతులను నెమరేసుకోవడంఫొటోలతోనే సాధ్యమని అందమైన జ్ఞాపకాలను పదికాలాల పాటు పదిలంగా ఉంచేదే ఫొటో మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, కిషన్, లక్ష్మీదాస్‌గౌడ్, సుభాష్, నర్సింహగౌడ్, రమేష్, సాయి కృష్ణ, జంగయ్య, ఉస్మాన్ పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న స్నేహితులు

సైదాబాద్: సైదాబాద్‌లోని సిల్వర్‌డ్రాప్స్ హైస్కూల్‌కు చెందిన 1998–99 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉత్సాహంగా సాగింది. 25 ఏళ్ల తర్వాత నాటి మిత్రులు పాఠశాల వేదికపై కలిసి సందడి చేశారు. పాఠశాలలో చదివిన నాటి మధుర జ్ఞాపకాలను నెమరేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మిత్రులు తరచూ కలుసుకోవాలని, అలాగే ఆపదలో ఉన్న అప్పటి సహచరులకు అండగా నిలవాలని సూచించారు. అనంతరం నాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అవినాష్ రావు, నాటి ఇన్‌చార్జ్ రాకేష్‌రావు, ఉపాధ్యాయులు వింజమూరి ఈశ్వర్, వెంకటేశ్వర్లు, వసంత, రాధిక, పూర్వ విద్యార్థులు ప్రవీణ్, రవినాయక్, శివ, శ్రీను, రమేష్, రూప, కవిత, స్వప్న పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



స్వాతి

మలక్‌పేట: ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై సురేష్ వివరాల ప్రకారం.. మూసారంబాగ్ సాయినగర్ పోచమ్మ టెంపుల్ సమీపంలో ఉంటున్న సుదర్శన్ కుమార్తె స్వాతి(19) ఈ నెల 14న ఇంటి నుంచి బయటికి వెళ్లి ఎంతకీ రాలేదు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు స్నేహితులు, బంధువులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడు నెలల క్రితం అను అనే స్నేహితురాలితో స్వాతి ఇంటి నుంచి బయటికి వెళ్లి మూడ్రోజుల తర్వాత తిరిగి వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సన్మానం



మంద కృష్ణ మాదిగను సన్మానిస్తున్న నాయకులు

మలక్‌పేట: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మైలపాక రాంచందర్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం మలక్‌పేట నియోజకవర్గ నాయకులు జాతీయ అధ్యక్షులు మందకృష్ణమాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఆయనను సన్మానించారు. మందకృష్ణను కలిసిన వారిలో ఇమ్మడి నాగయ్య, వెంకన్న, సంపత్, వెంకన్న ఉన్నారు.

ఎన్టీఆర్‌నగర్‌లో వేడుకలు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్, బంజారా బస్తీలో సోమవారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దండి మేరమ్మ పండగ, శీత్ల పండుగ, తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపీనాయక్, నాయకులు నేనావత్ హరిశంకర్, రామావత్, శిరినాయక్, దల్యా నాయక్ జానకి, అంగోత్ నీలాబాయి పాల్గొన్నారు.

తోబుట్టువుల తోడుగా..

అనుబంధాలే రక్షగా..

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకైన రాఖీ పౌర్ణమి వేడుకలను ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు వచ్చిన అక్కా చెల్లెళ్లు, బంధువులతో ఇళ్లల్లో పండుగ వాతావరణం నెలకొంది. దూరప్రాంతాల్లో ఉన్న తమ సోదరులకు రాఖీ కట్టేందుకు మహిళలు, యువతులు తమ పుట్టినింటికి తరలివచ్చారు. సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి ఆత్మీయతను చాటుకున్నారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



కాంగ్రెస్ నేత రామ్మోహన్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న మహిళలు



బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వంజరి వినోద్‌కుమార్‌కు రాఖీ కడుతున్న ఆయన సోదరి



కార్పొరేటర్‌కు రాఖీ కడుతున్న మహిళలు



చిన్నారి తమ్ముడికి రాఖీ కడుతూ..



బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డికి రాఖీ కట్టి మిఠాయి తినిపిస్తున్న సోదరి



దివ్యజ్యోతి అనాథ ఆశ్రమంలో బాలలకు రాఖీలు కడుతున్న ఆశ్రమ సిబ్బంది సౌందర్య



జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీకి రాఖీ కడుతున్న సోదరీమణులు



యూత్ కాంగ్రెస్ మాజీ స్టేట్ జనరల్‌సెక్రటరీ ప్రొద్దుటూరి సంఘిరెడ్డికి రాఖీ కడుతున్న మంత్రి సీతక్క



రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, ఎండోమెంట్ కమిషనర్ మంత్రి ప్రగాడ హనుమంతరావుకు రాఖీ కడుతున్న సోదరీమణులు పద్మా, విజయలక్ష్మి



ఆర్‌కేపురంలో రక్షా బంధన్ వేడుకలో ఓ కుటుంబం

ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం



పాలక మండలి సభ్యులతో కలిసి పనులు ప్రారంభిస్తున్న నల్లా రఘుమారెడ్డి

చంపాపేట: దాతలు, పాలక మండలి సభ్యులు, ఆలయ ఈఓ, సిబ్బంది సహాయ సహకారాలతో కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామివారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆలయ పాలక మండలి చైర్మన్ నల్లా రఘుమారెడ్డి అన్నారు. దాతలు అందించిన రూ.27 లక్షల విరాళాలతో ఆలయ పరిసరాలలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్స్, రఫ్ గ్రానైట్స్, వంటశాల ఆధునీకరణ, సిరామిక్ టైల్స్, పాదరక్షల స్టాండ్ వంటి పలు అభివృద్ధి పనులకు ఆయన సోమవారం పాలక మండలి సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతలు ఎమ్మెల్యే వంశీకృష్ణ అనురాధ, శ్రీసాయిబాలాజీ గ్రూప్ అధినేత రఘుమారెడ్డి, సుమిత దంపతులతో పాటు ఎడవెల్లి బాలరాజు, శ్రీనివాస్, విజయ్‌కుమార్, యాదగిరిరెడ్డి, శిరీషా రాజశేఖర్, ఆనంద్‌కుమార్ యాదగిరి, అరుణ రాంరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం కార్పొరేటర్ సుజాతానాయక్, ఆలయ పాలక మండలి సభ్యులు బబ్బూరి ఆనంద్ కుమార్‌గౌడ్, ఛాతిరి మధుసాగర్, అంజిరెడ్డి, సురేష్‌గౌడ్, సతీష్‌గౌడ్, యాదగిరి, ముద్ద కల్యాణ్, శైలజ, మధుసూదన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, చీర తిరుమలేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలు దోహదం



చంద్రపురికాలనీలో షటిల్‌కోర్టును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడుతాయని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. చంద్రపురికాలనీలో రూ.4.9 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన షటిల్‌కోర్టును ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రతిరోజూ షటిల్ ఆడటంతో ఉత్సాహం వస్తుందని, ఆలోచించే శక్తి పెరుగుతుందన్నారు. షటిల్‌కోర్టు ఏర్పాటులో ప్రత్యేక శ్రద్ధ చూపిన కార్పొరేటర్‌కు కాలనీ సంక్షేమ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నేతలు వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాంరెడ్డి, యాదగిరి, లింగాచారి, నర్సింహారెడ్డి, ప్రసాద్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాయత్రి హోమం



గాయత్రి హోమంలో పాల్గొన్న సభ్యులు

దిల్‌సుఖ్‌నగర్: రాఖీ పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆర్‌కేపురం ఆధ్వర్యంలో సోమవారం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో గాయత్రి హోమం, గాయత్రిధారణ, సామూహిక రక్షా బంధన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పున్న గణేష్ నేత మాట్లాడుతూ.. గత 25 ఏళ్ల నుంచి రక్షాబంధన్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 20న ఆటో నగర్‌లోని డీర్ పార్క్ ఆవరణలో 22వ పద్మశాలి దసరా మేళాను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రవితేజ, రమేష్ జగన్నాథం, రఘురాం నేత, వేముల రాము నేత, కర్నాటి శ్రీనివాస్ నేత పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడి ఎన్నిక

ఉప్పల్: ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలోని ఉప్పల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడిగా జెట్టి కిషోర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతిఏటా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంటప నిర్వాహకులను ఏకం చేసి అనేక సేవా కార్యక్రమాలతో పాటు ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు పోలీస్ అధికారులతో సహకరిస్తూ.. వస్తున్నారు. ఇదే క్రమంలో ఈసారి కూడా ఉత్సవాలను ఘనంగా ప్రశాంతంగా జరిపేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు వివరించారు. నిరంజన్‌చారి, రామ్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

గోషామహల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయిస్తారని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎస్.ధన్‌రాజ్, టి.సతీష్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గోషామహల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డిని వారు కలిసి నియోజకవర్గ అభివృద్ధి చేపట్టాలని, నియోజకవర్గంలో సమస్యలపై మెమోరాండం అందజేశారు. అనంతరం ధన్‌రాజ్, సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. నియోజకవర్గంలోని సమస్యలన్నీ ఎప్పటికప్పుడు వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

ట్రాన్స్‌జెండర్స్ హెల్ప్‌డెస్క్ మూసివేత

చాదర్‌ఘాట్: మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ శాఖలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రాన్స్‌జెండర్స్ హెల్ప్‌డెస్క్‌ను మూసివేశారు. దానికి అనుగుణంగా పీడబ్ల్యూడీ హెల్ప్‌డెస్క్ నెం:155326 ద్వారా ట్రాన్స్‌జెండర్స్ సమస్యలను తెలియజేయాలని అధికారులు సూచించారు. ఈ హెల్ప్‌డెస్క్‌లపై జిల్లాల వారీగా సమాచారం ఇచ్చినట్లు సంక్షేమశాఖ అధికారులు తెలిపారు.

చదువుకు ఆర్థికసాయం

రామంతాపూర్: శ్రీనగర్ కాలనీకి చెందిన ఓ మహిళ తన కుమార్తెను చదివించలేక ఇబ్బంది పడుతోంది. విషయం తెలుసుకున్న డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ సోమవారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఏ ఆసరా లేని తనకు కుమార్తె చిన్నిని స్కూల్‌లో చేర్పించేందుకు సహకరించినందుకు రజని కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో ఫీజుల భారం భరించలేక స్కూల్ స్థాయిలోనే చదువులు మాన్పించిన తల్లిదండ్రులు తనను సంప్రదించాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ నేతలు సతీష్‌గౌడ్, పెంటయ్య, యాదగిరి, జిల్లు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మూసారంబాగ్‌లో క్యాండిల్ ర్యాలీ



ర్యాలీలో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి, నాయకులు

మలక్‌పేట: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా ఆదివారం రాత్రి మూసారంబాగ్‌లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, మూ సారంబాగ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. హిందువులపై దాడులను తీవ్రంగా ఖండించారు. మూసారంబాగ్‌లోని అంబేద్కర్ విగ్రహం నుంచి దిల్‌సుఖ్‌నగర్ మారుతీ మందిర్ వరకు క్యాండిల్ ర్యాలీ కొనసాగింది. నాయకులు నర్సింహ, రమేష్‌రెడ్డి, దేవేందర్, రాంకోటేశ్వర్‌రావు, సురేందర్, కొప్పుల దినేష్, బాబ్జీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు అన్ని వర్గాలు సహకరించాలి



మాట్లాడుతున్న ఏసీపీ శ్యామ్‌సుందర్

మలక్‌పేట: శాంతి భద్రతలు కాపాడటానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని మలక్‌పేట ఏసీపీ శ్యామ్‌సుందర్ అన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులతో సోమవారం నిర్వహించిన సమావేశానికి ఏసీపీ హాజరై మాట్లాడారు. రాబోయే గణేష్ ఉత్సవాలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలన్నారు. మత సామరస్యాన్ని చాటడానికి అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు, వలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా పండుగలు జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్, ఎస్‌ఐలు నవీన్, సురేష్, కిరణ్‌లాల్ పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



నిరసన తెలుపుతున్న సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు

నాగోలు: కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై సామూహిక అత్యాచానికి పాల్పడి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు నర్సింహ డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఎల్‌బీనగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో చాలా ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని నిందితులను కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, భవాని, వినోద్, సందీప్ ఉస్మాన్, రేణుక, ఉష భాగ్య పాల్గొన్నారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ..

వనస్థలిపురం: కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వనస్థలిపురం విశ్రాంత ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్, తెలంగాణ అధ్యయన వేదిక, మహిళా మండలి, ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వనస్థలిపురం ప్రశాంత్‌నగర్ చౌరస్తాలో

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం ప్రశాంత్‌నగర్ నుంచి పనామా చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మహిళలు, బాలికలపై రోజురోజుకు పెరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, సమాజంలో పెరుగుతున్న హింసకు కారణాలను సమూలంగా తొలగిస్తే తప్ప ఇలాంటి ఘటనలు జరగవన్నారు. కార్యక్రమంలో కట్టా భగవంతరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, డా.కేశవరావు, ప్రభాకర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, రంగయ్య చౌదరి, నిర్మలా చౌదరి, పీఓడబ్ల్యూయూ ప్రతినిధులు ఝాన్సీ, అనసూయ, ప్రేమలత, విజయలక్ష్మి, బ్రహ్మాచారి, మానస వికాస వేదిక సభ్యులు సాయికుమార్ పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న తెలంగాణ అధ్యయన వేదిక ప్రతినిధులు

ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలి



ఆసుపత్రి వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

వనస్థలిపురం: ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి సిబ్బందికి నేరుగా జీతాలు చెల్లించాలని ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు డా.శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి నూకం భిక్షపతి డిమాండ్ చేశారు. సూర్యాపేటలో జనరల్ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న డీఈఓ షేక్ వసీంఖాన్ మూడు నెలల నుంచి జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడంపై సోమవారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి, వెల్‌నెస్ సెంటర్ల వైద్యులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రతి నెలా 5వ తేదీలోపు ఉద్యోగి అకౌంట్‌లో నేరుగా జమ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివకృష్ణ, నాగప్రీతి, యూనియన్ నాయకులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు ఇలా.. టమాటా రూ.15, వంకాయ రూ.35, బెండ రూ.25, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.23, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.19, క్యారెట్ రూ.50, దొండ రూ.27, ఆలుగడ్డ రూ.38, ఉల్లిగడ్డ రూ.44, గోకరకాయ రూ.25, దోసకాయ రూ.15, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.13, అరటికాయ రూ.10, చిక్కుడుకాయ రూ.35, అర్వి రూ.28, మునగ రూ.28, చిలుకడ దుంప రూ.50, బీట్‌రూట్ రూ.35, కీర రూ.21, బీన్స్ రూ.45, క్యాప్సికమ్ రూ.57. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.